క్లుప్తంగా

ఎక్సైజ్ స్టేషన్ రికార్డుల పరిశీలన



ఎక్సైజ్ రికార్డులు పరిశీలించి అధికారులకు సూచనలిస్తున్న ఏసీ విజయ

సింగరాయకొండ: మండల కేంద్రంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని గురువారం ఒంగోలు ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. మద్యం దుకాణాలు సమయపాలన పాటించాలని, బెల్టు షాపుల నివారణకు కృషి చేయాలని, ఇతర రాష్ట్రాల మద్యం అమ్మకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఐ ఎం.శివకుమారి, ఎస్సై శ్రీనివాసులు పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్‌ను త్వరగా పూర్తి చేయాలి



హెల్త్ సెంటర్‌ను పరిశీలిస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: అర్బన్ హెల్త్ సెంటర్ పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 11వ వార్డులో రూ. 40 లక్షలతో నిర్మిస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఏఈ మాధవరావు, ఎమ్యునిటీటి కార్యదర్శి ఎస్కే షంషీర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ షరీఫుద్దీన్, స్థానిక నాయకులు అహ్మద్, ఎల్‌ఐసీ నారాయణ, రసూల్ పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి



ఆలకూరపాడులో ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న ఏపీఓ మాచర్ల

టంగుటూరు: ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ఏపీఓ మాచర్ల అన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆలకూరపాడు గ్రామ పంచాయతీలో ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. పంచాయతీ సెక్రటరీ సునీల్, ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో మెనూ అమలు చేయాలి



చిన్నారులకు అక్షరక్రమం వివరిస్తున్న సీడీపీఓ ఆషాబేగం

సీఎస్‌పురం (పామూరు): ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో మెనూ విధిగా అమలు చేయాలని సీడీపీఓ షేక్ ఆషాబేగం ఆదేశించారు. మండలంలోని నలజనంపాడు, పెద్దరాజుపాలెం, ఎగువపల్లి, చింతపూడి, నాగులవరం, ఆర్‌కే పల్లి, కంభంపాడు, కోమటిగుంట్ల, కె.అగ్రహారం అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తెరిచి ఉంచాలన్నారు. ప్రతి కేంద్రంలో ప్రీస్కూల్ కార్యక్రమాలు జరిపించాలన్నారు. ప్రతినెలా పిల్లల బరువులు తీసి రికార్డు చేయాలని చెప్పారు. రోజూ పిల్లలకు భోజనం ఇవ్వాలని, ప్రతి నెలా గర్భిణులు, బాలింతలకు 6 నుంచి 3 సంవత్సరాల పిల్లలకు టేక్ హోం రేషన్ పంపిణీ చేయాలన్నారు. ఎక్కడైనా పంపిణీ చేయలేదని ఫిర్యాదులు అందితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు విధిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. 3 నుంచి 6 సంవత్సరాల వయసులోపు పిల్లలను తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రానికి పంపేలా చూసి హాజరు శాతం పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి తగు సూచనలు చేశారు.

సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలి

హనుమంతునిపాడు: హౌస్ హోల్డ్ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని డీఏలు, కార్యదర్శులకు ఎంపీడీఓ ఎం.రంగసుబ్బరాయుడు సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో ఇంటింటి సర్వే వేగవంతంగా చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, వచ్చిన ప్రజలతో మాట్లాడి వారికి సంబంధించిన పని పూర్తి చేయాలన్నారు. గ్రామాలో పారిశుధ్య పనులు చేయించాలని, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు.

సమస్యల ఖిల్లా.. చిన్నకనుమళ్ల

- ఎస్సీకాలనీలో అన్నీ సమస్యలే..
- మంచినీటి పథకం పైపుల్లో రావిచెట్టు వేర్లు
- సరఫరా కాని నీరు
- కాలువల్లో పారని మురుగు
- చిల్లచెట్లతో మూసుకుపోయిన రోడ్లు
- పట్టించుకోని పంచాయతీ అధికారులు



చిల్లచెట్లతో మూసుకుపోయిన రోడ్లు

సింగరాయకొండ:

మండలంలోని కనుమళ్ల పంచాయతీ చిన్న కనుమళ్ల ఎస్సీకాలనీలో ప్రజలకు కనీస వసతులు కరవయ్యాయి. పారిశుధ్యం అధ్వానంగా ఉండగా రక్షిత మంచినీటి పథకం పైపుల ద్వారా తాగునీరు సరఫరా కాకపోవడంతో ప్రజలు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. రోడ్లు చిల్లచెట్లతో మూసుకుపోయాయి. చుట్టుపక్కల పొలాలు కావడంతో తరచూ విషపురుగులు వస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ భవనం అసంపూర్తిగా నిలిచి పోవటంతో ఈ సెంటరులోని 11 మంది చిన్నారులు సుమారు అరకిలోమీటరు దూరంలోని వడ్డెపాలెం సెంటర్‌కు ఎప్పుడు రద్దీగా ఉండే వేములపాడు-ఊళ్లపాలెం జాతీయ రహదారిని దాటి మరీ వెళ్లాల్సి ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పైపుల ద్వారా సక్రమంగా సరఫరా కాని రక్షిత మంచినీరు...

ఎస్సీకాలనీలో సుమారు 100 గృహాలున్నాయి. రక్షిత మంచినీటి పథకం ఓవర్‌హెడ్ ట్యాంకు, పైపులైను ఉన్నప్పటికీ పైపులైను సమీపంలో రావి చెట్టు ఉండటంతో తరచూ చెట్టు వేర్లు పైపులలోకి వెళ్లడంతో నీరు సక్రమంగా సరఫరా కావటం లేదని కాలనీ వాసులు చెబుతున్నారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎటువంటి స్పందన లేకపోవటంతో గ్రామస్తులే స్వయంగా ఒక బజారులో మంచినీటి పైపులు కోసి రావిచెట్టు వేర్లను తొలగించారు. మిగతా పైపుల్లో కూడా తొలగించాలని అధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అధ్వానంగా పారిశుధ్యం...

గ్రామంలో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందని, కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండటంతో దోమల బెడద ఉందని, రోడ్ల వెంట చెత్త పేరుకుపోవటంతో పాటు రోడ్లకు ఇరువైపులా చిల్లచెట్ల కారణంగా రోడ్లు మూసుకుపోయాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్లీచింగ్ కూడా చల్లడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ అధికారులు ఎస్సీ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని, కనీస వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



చిన్నకనుమళ్ల ఎస్సీకాలనీలో అసంపూర్తిగా నిలిచిపోయిన అంగన్‌వాడీ భవన నిర్మాణం



మంచినీటి పైపులైనులో నుంచి తీసిన రావిచెట్టు వేర్లు



కాలనీలోని మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్త

> **తాగునీరు, పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయి :**
> ఎస్సీకాలనీలో తాగునీరు, పారిశుధ్య సమస్యలు అధికంగా ఉన్నాయి. పంచాయతీ సిబ్బంది మురుగుకాలువలు బాగుచేయటం లేదు. కనీసం చెత్త సేకరణ కూడా సక్రమంగా లేదు. పైపుల్లోకి రావిచెట్టు వేర్లు పోవటంతో మంచినీరు సక్రమంగా సరఫరా కావడంలేదు. నెలరోజులపాటు నీటి సమస్య రావటంతో గ్రామస్తులే పైపులు కోసి వేర్లను తొలగించారు. మిగతా పైపులైన్లలో వేర్ల కారణంగా నీరు సక్రమంగా సరఫరా కావటం లేదు. పంచాయతీ అధికారులు స్పందించకపోవటంతో మీ కోసంలో కలెక్టరు తమీమ్ అన్సారియాకు కాలనీవాసుల ఇబ్బందులపై అర్జీ కూడా ఇచ్చాం.
> – చొప్పర శివ, వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ విభాగం మండల అధ్యక్షుడు

హామీలు విస్మరించడం చంద్రబాబు నైజం



క్యూఆర్ కోడ్‌ను ప్రదర్శిస్తున్న డాక్టర్ దద్దాల, వైఎస్సార్ సీపీ నాయకులు




కూటమి మోసాలను మహిళలకు వివరిస్తున్న డాక్టర్ దద్దాల

పామూరు: ఎన్నికలకు ముందు అమలు చేయలేని హామీలు ఇవ్వడం.. అధికారంలోకి రాగానే వాటి అమలును విస్మరించడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు అలవాటుగా మారిందని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని మార్కొండాపురంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అధ్యక్షతన గురువారం బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ, రీకాల్ బాబూస్ మ్యానిఫెస్టో కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల సమయంలో వందలాది హామీలు ఇచ్చి వాటిలో ఒక్కటీ అమలు చేయలేదని మండిపడ్డారు. ప్రజలు నమ్మిన ప్రతిసారీ నిలువునా మోసం చేయడం చంద్రబాబుకు అలవాటుగా మారిందన్నారు. నాడు సూపర్‌సిక్స్ పేరుతో ఇంటింటికీ తిరిగి కూటమి నాయకు ఫొటోలు వేసుకుని బాండ్లు పంపిణీ చేశారని, ఆ బాండ్లలో ఉన్న అంశాలను ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేయడం, వారిపై అసత్య ప్రచారాలు చేయడం, కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయడం సర్వసాధారణమైందని దుయ్యబట్టారు. అన్నదాతకు ఎరువుల కొరత, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. పొగాకు రైతులను, మిర్చిరైతులను చంద్రబాబు చేసిన మోసం వారు జీవితంలో మరచిపోరని, రాష్ట్రంలోని రైతులను చంద్రబాబు అన్నీ విధాలా దగా చేశారని, ఉచిత పంటల బీమా లేదని, సున్నా వడ్డీ పథకం లేదని మండిపడ్డారు. కూటమి దౌర్జన్య పాలనకు చరమగీతం పాడాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్ పత్రాలను స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి దద్దాల ఆవిష్కరించారు. అనంతరం గ్రామస్తులు ఇన్‌చార్జి దద్దాల, నాయకులను ఘనంగా సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ చాంద్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, షేక్ నాయబ్‌రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య, షేక్ గయాజ్, శ్రీరాం శ్రీనివాసులు, ఆవుల భాస్కర్‌రెడ్డి, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, వాకమళ్ల రాజశేఖర్‌రెడ్డి, ఎలికా అచ్చయ్య, షేక్ కాలేషా, వెలతుర్ల తిరుపతిరెడ్డి, బోడే వెంకటేశ్వరరెడ్డి, భూంపల్లి నాగార్జునరెడ్డి, రాగిపిండి సత్యంరెడ్డి, పుట్లూరి అంబారెడ్డి, పెయ్యల రమణయ్య, అరవా మాలకొండయ్య, మట్టే నారాయణ, చాకల రమణయ్య, కాకునూరి బాలకృష్ణ, నందిరెడ్డి సుబ్బారెడ్డి, కాకర్ల కృష్ణ, శ్రీను, భూంపల్లి వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, పరిశపోగు యోహాను, ఇండ్లా నందకిషోర్, పుట్లూరి బాలఅంకయ్య, పిన్నిక నాగరాజు, రాగిపిండి అంకిరెడ్డి, భూంపల్లి బ్రహ్మారెడ్డి, వెలుతుర్ల అశోక్‌రెడ్డి, ఆర్.తిరుపతిరెడ్డి, మాదాల రమణయ్య, పి.రమణారెడ్డి, ఆర్.అంకయ్య, ఇండ్లూరి సాల్మన్, ఆర్.మాలకొండ్రాయుడు, పి.మహేంద్ర, యస్.నగేష్, బి.రాజశేఖర్, డి.అంజమ్మ, జయమ్మ, బి.మల్లేశ్వరి, ఆర్.తిరుపతమ్మ, వి.రోశమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాలు పంపిణీ చేయాలి

పామూరు: కౌలు రైతులకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఒంగోలు లీడ్ బ్యాంక్ మేనేజర్ రమేష్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయ సమావేశ హాలులో గురువారం జేఎంఎల్‌బీసీ (జాయింట్ మండల్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ మీటింగ్) నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌డీఎం రమేష్ మాట్లాడుతూ జిల్లాలో 45 వేల కౌలురైతు కార్డులు ఉన్నాయన్నారు. నిబంధనల మేరకు రైతులకు రుణాలు ఇచ్చి సాగుకు సహకరించాలని కోరారు. అదేవిధంగా పొదుపు గ్రూపుల సభ్యులకు స్వయం ఉపాధి కోసం రుణాలు మంజూరు చేయాలని సూచించారు. రుణాల రికవరీలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రుణాల మంజూరులో బ్యాంకర్లు పలు సమస్యలు ఆయన దృష్టికి తేగా పరిష్కారంపై సలహాలు ఇచ్చారు. డీపీఎం బ్యాంక్ లింకేజెస్ ఆర్ఆర్ఎల్ అంబేడ్కర్, సీఎస్‌పురం కెనరా బ్యాంక్ మేనేజర్ సంజయ్, పామూరు కె.తిరుమలరావు, జి.సూర్యతేజ, ఏపీఎంలు పామూరు జి.విద్యాసాగర్, సీఎస్‌పురం లక్ష్మీనారాయణ, పశువైద్యాధికారులు డాక్టర్ మునీర్, ఆర్.హనుమాన్, సీసీలు రావిళ్ల సరళ, శ్రీను, మస్తాన్‌రెడ్డి, నారాయణమ్మ, కాశయ్య, పామూరు, సీఎస్‌పురం మండలాల బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు నారుమడులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి



రైతులకు సూచనలు చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ శిరీష

కొండపి: పొగాకు నారుమడులు పెట్టే రైతులు తప్పనిసరిగా కొండపి పొగాకు బోర్డులో రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని బోర్డు అధికారి సునీల్ కుమార్ సూచించారు. గురువారం కొండపి కామేపల్లిలో ఎఫ్‌సీవీ పొగాకు నారుమళ్ల పెంపకం, నియంత్రణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ గత సంవత్సరంలో అధిక పరిమాణంలో పండించిన పంట వలన రైతులు వేలం కేంద్రాలలో పొగాకు అమ్ముకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దాన్ని దృష్టిలో ఉంచుకుని బోర్డు నిర్ణయించిన పంట పరిమితిలోనే పొగాకు పండించాలని సూచించారు. 2025-26 పంట కాలానికి 142 మిలియన్ కేజీల ఉత్పత్తిని మన రాష్ట్రానికి అనుమతించినట్లు తెలిపారు. పొగాకు పంట నియంత్రణలో భాగంగా నర్సరీ దశ నుంచి అన్ని నియమ నిబంధనలు అమలుపరచడానికి బోర్డు అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కొండపి ఫీల్డ్ అసిస్టెంట్ శిరీష, కామేపల్లి ఫీల్డ్ అసిస్టెంట్, మనీష్ కుమార్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

భూముల పరిశీలన



రికార్డులు పరిశీలిస్తున్న ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి

హనుమంతునిపాడు: మండలంలోని ఆనందపురం అగ్రహారం, పెద్దవెంకట్రాయినిపల్లి రెవెన్యూలో ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్నట్లు వెలుగొండ ప్రాజెక్టు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకట శివరామిరెడ్డి అన్నారు. ఆయన గురువారం పెద్ద వెంకట్రాయినిపల్లి, ఆనందపురం అగ్రహారానికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ రకాల పరిశ్రమలు ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ భూములు కావాలని అడిగిందని చెప్పారు. జిల్లాలో 24 మండలాల్లో ప్రభుత్వ భూములు ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. హనుమంతునిపాడు మండలంలో ఆనందపురం అగ్రహారం, పెద్ద వెంకట్రాయినిపల్లి రెవెన్యూలో ఎక్కువగా ప్రభుత్వ భూములు ఉన్నట్లు కలెక్టర్ ఆదేశాల మేరకు అక్కడ పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ఆయన వెంట తహసీల్దార్ షేక్ నాగూల్ మీరా, సర్వేయర్లు ఉన్నారు.

ఏడీపీఎస్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కనిగిరి రూరల్: బాబాసాహెబ్ అంబేడ్కర్ సిద్ధాంత అధ్యాయన తరగతులు ఏడీపీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 13న శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు అంబేడ్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చదలవాడ బాలగురవయ్య అన్నారు. గురువారం ఏడీపీఎస్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతుల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చదలవాడ బాలగురవయ్య మాట్లాడుతూ భారత దేశ విముక్తి తత్వవేత్త, ఆధునిక భారతదేశ బుద్ధుడు, ప్రపంచ పీడిత ప్రజల విముక్తి సిద్ధాంత ప్రదాత అనే అంశాల గురించి వివరిస్తారని చెప్పారు. బోధకుడు మాస్టర్ ఇంగిలాల రామచంద్రరావు (ఏడీపీఎస్ ఫౌండర్) హాజరవుతారని చెప్పారు. అందరూ తప్పక హాజరు కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పాపాబత్తిన నారయ్య, కలవకూరి శాంతరాజు, చీమలదిన్నె రంగయ్య, పందిటి మోహన్, కొటికర్ల బాదుర్లా, పందిటి కొండ చిన్నయ్య, కలవకూరి వెలుగొండయ్య, వెంకటేశ్వర్లు, కూడారి కొండయ్య, జొన్నలగడ్డ వెంకటయ్య పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం : ఒంగోలు
2వ లైన్, భాగ్య నగర్, ఒంగోలు-523001,
☎ 08592-280410, 8332997013

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 29.09.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడును [illegible]

ఇ-వేలం తేది & సమయం: 29-09-2025, ఉ॥ 11.30 గం.ల నుండి మ॥ 12.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపులతో)
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా [illegible] RTGS/NEFT ద్వారా తేది: 28.09.2025, సా॥ 4.00 గం.ల లోపుగా [illegible]

కెనరా బ్యాంక్, కనుమళ్ల MLEC బ్రాంచ్ (13699), ఫోన్: 9440905323

1. ఋణగ్రహీత: శ్రీ [illegible] సురేష్ బాబు, తండ్రి: వెంకయ్య మరియు హామీదారు: శ్రీ [illegible]. తేది. 31.08.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 16,48,108/- + తేది. 01.09.2025 నుండి తదుపరి వడ్డీ, ఇతర ఛార్జీలు. బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు : [illegible] సర్వే నం. 61/3 [illegible] సింగరాయకొండ [illegible] డాక్యుమెంట్ నెం. 6350/2010, తేది 25.11.2010 ప్రకారం).
రిజర్వు ధర: రూ. 9,50,000/- | ధరావత్తు సొమ్ము: రూ.95,000/-

కెనరా బ్యాంక్, కరవాది బ్రాంచ్ (13677), ఫోన్: 9440905275

2. ఋణగ్రహీత(లు): [illegible] 1. శ్రీ [illegible] శ్రీనివాసులు [illegible]. తేది. 31.08.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 29,93,243/- + తేది. 01.09.2025 నుండి తదుపరి వడ్డీ, ఇతర ఛార్జీలు. బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు : [illegible] 100 చ॥గజల విస్తీర్ణంలో [illegible] డాక్యుమెంట్ నెం. 3218/2001, తేది 29.08.2001 ప్రకారం)
రిజర్వు ధర: రూ. 14,50,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,45,000/-

కెనరా బ్యాంక్, దర్శి బ్రాంచ్ (13641), ఫోన్: 9440905256

3. ఋణగ్రహీత(లు): M/s [illegible]. తేది. 31.08.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 33,06,607/- + తేది. 01.09.2025 నుండి తదుపరి వడ్డీ, ఇతర ఛార్జీలు. బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు : [illegible] 166.66 చ॥గజాల ఖాళీ స్థలం. [illegible]
రిజర్వు ధర: రూ. 6,50,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 65,000/-

కెనరా బ్యాంక్, కలుజువ్వలపాడు బ్రాంచ్ (13689), ఫోన్: 9440905274

4. ఋణగ్రహీత: శ్రీ [illegible] వెంకట నారాయణ [illegible]. తేది. 31.08.2025 నాటికి బకాయి మొత్తం: రూ.24,01,845/- + తేది 01.09.2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు. బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు : [illegible] సర్వే నెం.77/4 నందు 451.00 చ॥గ॥ స్థలం [illegible]
రిజర్వు ధర: రూ. 67,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 6,70,000/-

కెనరా బ్యాంక్, ఒంగోలు మెయిన్-II బ్రాంచ్ (13640), ఫోన్: 8332997013

5. ఋణగ్రహీత: శ్రీ [illegible]. తేది. 31.08.2025 నాటికి బకాయి మొత్తం: రూ.7,07,980/- + [illegible]. బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు : [illegible] 523001 [illegible] (APOC-GNL-C13-116) [illegible] 1035037917 [illegible]
రిజర్వు ధర: రూ. 43,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ.4,30,00/-

కెనరా బ్యాంక్, మార్కాపూర్ బ్రాంచ్ (13667), ప్రకాశం జిల్లా. ఫోన్: 9440905281

6. ఋణగ్రహీత(లు): M/s [illegible]. తేది. 31.08.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 15,16,023/- + తేది 01.09.2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు. బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు : [illegible] 1204 మరియు 1205 [illegible] 18/03/2015 డాక్యుమెంట్ నెం.2132/2015 [illegible] 707.92 చ॥గ॥ [illegible]
రిజర్వు ధర: రూ. 88,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 8,80,000/-

కెనరా బ్యాంక్, దేవరాజుగట్టు బ్రాంచ్ (13708), ప్రకాశం జిల్లా. ఫోన్: 9030465473

7. ఋణగ్రహీత(లు): శ్రీ [illegible]. తేది. 03.09.2025 నాటికి బకాయి మొత్తం: రూ.4,10,025/- + [illegible]. బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు : [illegible] మార్కాపురం మండలం, మార్కాపురం గ్రామం, ఎస్.నం. 1202 & 1205/2 [illegible]
రిజర్వు ధర: రూ. 19,60,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,96,000/-

కెనరా బ్యాంక్, కురిచేడు బ్రాంచ్ (13665), ప్రకాశం జిల్లా. ఫోన్: 94409 05279

8. ఋణగ్రహీత: శ్రీ [illegible]. తేది. 22.08.2025 నాటికి బకాయి మొత్తం: రూ.8,67,138/- + [illegible]. బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు : [illegible] డాక్యుమెంట్ నెం. 5264/2010 తేది 28/07/2010 గల ఆస్తి).
రిజర్వు ధర: రూ. 22,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 2,20,000/-

కెనరా బ్యాంక్, సంతనూతలపాడు బ్రాంచ్ (13662), ప్రకాశం జిల్లా. ఫోన్: 8919390313

9. ఋణగ్రహీత(లు): మెస్సర్స్ [illegible]. తేది. 31.08.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 13,93,837/- + [illegible]. బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు : [illegible] సర్వే నెం. 264/8 [illegible] 0.05 సెంట్లు [illegible] 0.03 సెంట్లు [illegible]
రిజర్వు ధర: రూ. 14,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,40,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, ఒంగోలు ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 08592-280410, 8332997013.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet). వెబ్‌పోర్టల్ https://baanknet.com/ హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 09.09.2025, ప్రదేశం: ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్